


'కాపుపురం' చిన్న పాటి పల్లెటూరు.

ఆ ఊరికి ఆ పేరెలా వచ్చిందో గాని అక్కడ నివసించే జనం 'కాపు' పనిచేసి జీవిస్తుంటారు.

కక్షలు, కల్మషాలు, త్యాగాలు, ద్వేషాలు, ప్రేమలు, అనురాగాలు, కుట్రలు, హత్యలు – అన్ని గ్రామాల్లోవున్నట్టే ఆ గ్రామంలో కూడా వున్నాయి. అక్కడ రాజకీయ పక్షులు లేకపోలేదు.

నూటికి ముప్పావులా జనం ప్రొద్దస్తమానం పొలంపనుల్లో కాలం గడుపుతారు. రెక్కల్ని ముక్కలు చేసి పొట్టల నింపుకోవడమే వాళ్ళ నైజం. రక్తాన్ని చెమటగా మార్చి గౌరవంగా బ్రతికే ఒక కుటుంబపు స్వీయచరిత్ర.

అయితే,

ఒకనికి బానిసగావుండి కుక్కకంటే హీనంగా జీవిస్తున్న కథ

కాదు. హత్యకేసు అంతకన్నా కాదు. భూమిదగ్గర వచ్చిన తగవు అసలేకాదు,

కేవలం,

అనుమానం, అనుమాన బీజాలు మొలకెత్తి బయటపడ్డప్పుడు, ఆ కుటుంబంలోని వ్యక్తులు, వాళ్ళ గుండెల్లో ఎన్ని అగ్నిపర్వతాలు బ్రద్దలవుతాయో పర్యవసానం ఏమవుతుంది ?-

ఆ వూళ్లో వున్న కుటుంబాలను వేళ్ళమీద లెక్కకట్టవచ్చు. అందులో 'రాఘయ్య' కుటుంబం ఒకటి.

రాఘయ్యకు తండ్రి చచ్చిపోతూ వుంచిన ఆస్తి ఒక ఎరక, చెరువు క్రింద అరబిగెడు మడి. ఆ మడిలోనే ప్రొద్దస్తమానం చెమటోడ్చి పైనకు పైన ముడివేసి సంఘంతో వున్నవాళ్ళల్లో కలిసిపోయాడు.

పట్టుదల మనిషి, కష్టం చేస్తే ఫలితం దొరక్కపోదు అంటాడు. అంతో ఇంతో పలుకుబడి సంపాదించుకున్నాడు. మంచి తెలివివుంది. భవిష్యత్తుకు గాలంవేసి ఆలోచిస్తుంటాడు. అందుకే తన ముగ్గురి కొడుకుల్ని ఊరి చదువులమట్టుకే చదివించి తన చేతిక్రిందనే వుంచుకొన్నాడు. అప్పటినుండి అతని వ్యవసాయం ఇంకా అభివృద్ధి చెందిందని చెప్పాలి.

ముగ్గురికీ పెళ్ళిళ్ళు అయిపోయాయి.

పెద్దోడి భార్య కమల కాపురానికి వచ్చిందగ్గర్నుంచి పుట్టినిల్లు మర్చిపోయిందనే చెప్పాలి. దానికి కారణం భర్త ప్రేమ. అత్తమామల అనురాగం, మరుదుల అప్యాయత.

చిన్నోడి భార్య ఇంకా కాపురానికి రాలేదు. ఇకపోతే రెండోవాడు రఘుపతి, వాడి భార్య గురించి కొంచెం చెప్పాల్సివుంటుంది.

ఆవిడ అలవాట్లు వేరు - ఆలోచనలు వేరు. టిప్‌టాప్‌గా వుండాలనుకునేరకం. మంచి మంచి ఖరీదైన బట్టలు - సినిమాలు - డబ్బు - ఇవి లేకుంటే ఛీదరించుకునే స్వభావం. ఈ ఇంట్లో ముప్పూటి మొగుడితో చస్తే కాపురం చేయ్యను - అంటూ తల్లిగారింటికి తోవతొక్కిన సంఘటనలు ఎన్నో వున్నాయి, ఆమె కోర్కెలు బస్తీలో తిరిగే ఆడపిల్లల చుట్టూ తిరిగేవి. అతిగా సినిమాలు చూడడంవల్లనే ఈ విధంగా తయారయింది.

అప్పుడు అసలే కాపురానికి రావటంలేదు. పైగా 'మగతనం' లేదని ఛీదరిస్తూ విడాకులు కోరుకుంటుంది.

ఈ సంఘటన రఘుపతిని కదలించివేసింది. ఊర్లో సరిగ్గా తిరగ

శేకపోతున్నాడు. అయినా తన భార్య ఎన్నటికైనా మనస్సుమార్చుకొని రాకపోతుందా? అని ఎన్నో సార్లు తనకు తాను సమాధాన పర్చుకున్నాడు.

రాఘయ్య వున్నంతమట్టుకు వేరు పడాలి అన్న సమస్య ఆ కుటుంబానికి లేదు.

కలిసికట్టుగా వుంటే ఎంతటి కొండను సైతం పిండిచేసి బంగారాన్ని పండించచ్చు.

వర్షాకాలం అయినా కాలం గొట్టకచ్చింది.

బావిలో జల దినదినం తగ్గిపోతోంది.

వరిచేను అల్లిపోతున్నాయి.

రెండు మూడు రోజులనుండి రాఘయ్య బావిని తవ్విస్తున్నాడు.

కమల తప్ప అందరు బావిదగ్గరికి ముందే వెళ్లారు. రఘుపతి కూలివాళ్ళను పిలవటానికి మాలవాడకు వెళ్ళాడు అట్నుండే వస్తానని చెప్పి.

కమల ఇల్లునంత సర్ది అందరికి పగటికి 'దూప'ను కలుపుకుని బయలుదేరింది.

మధ్యలో కమల రఘుపతి కలుసుకున్నారు.

కమలంటే రఘుపతికెంతో ప్రేమ, యిష్టం. ఆమెను ఓ దేవతలా చూస్తాడు. కారణం ఆమెగుణవంతురాలు ఓర్పుకలది. ముఖ్యంగా గొడ్డులా చాకరి చేసేమనిషి. అందుకే ఆమంటే అభిమానం.

రఘుపతి అంటే కూడా కమలకు సానుభూతి. అతనికి జరుగుతున్న అన్యాయానికి జాలికలిగేది.

మాట్లాడుకుంటూ నడుస్తున్నారు.

అక్కడినుండి బావి కనబడుతోంది.

'వదిన! నీకు బరువు అవుతున్నట్టుంది. ఆ సద్దిమూట నాకిస్తే నేపట్టుకుంటాను.'

'పరవాలేదు లేయా'–

'ఎంత సేపని పట్టుకుంటావు?'–

'వచ్చేసిందిగా.'–

'అయినా నీకు బరువవుతుందిగా. నే పట్టుకుంటాలే'– అని తీసుకోపోయాడు.

'సద్దిమూటలు ఆడవాళ్లు పట్టుకుంటేనే బాగుంటుంది'– వారించింది.

అయినా లాక్కున్నాడు ఆమెనుండి.

ఆమె నవ్వింది– రఘుపతి నవ్వాడు.

బావిని చేరుకున్నారు–

గడియారంముల్లు తన డ్యూటీని నిర్వర్తిస్తున్నట్టే, బావిని తవ్వేవాళ్ళు తవ్వుతున్నారు. తవ్విన మన్నును పైకి లాగే వాళ్ళు లాగుతూనే

వున్నారు. లాగిన మన్నును గడ్డ మీద పోస్తూనే వున్నారు. మధ్య మధ్య రాఘయ్య హెచ్చరింపులకు ఎవరి పనుల్లో వారు లీన మవు తున్నారు.

అప్పుడప్పుడు కమల రఘువతిని చూచి నవ్వేది. అది నవ్వటమా? లేక జాలి చూపించటమా?- ఎటు తేల్చుకోలేక పోతున్నాము రఘు.

సూర్యుడు పడమటి కొండల్లో దాక్కోవాలని ప్రయత్నిస్తున్నాడు. పని ఆపివేసిన తరువాత గడ్డపార లకు మొనలు వేయించాలని ముందట అంగవేస్తున్నాడు రఘువతి. అతని వెనుకనే కమల అనుసరించింది.

కమల తన ననుసరించటం చూచి రఘువతి గుండె కొట్టుకో సాగింది. మనస్సు ఎక్కడికో పరుగెడుతుంది. ఆమె నవ్వులకు అర్థం .... అందర్ని విడిచి తనని అనుసరించటం....ఆలో చించ లేకపోతున్నాడు.

ఛీ! పాడు ఆలోచనలు - వదిన అటువంటిదా? అయినా అన్నయ్యకు అన్యాయం చేస్తానా?-

ఇంటికి వెళ్ళి వంటవని తప్ప వేరే పనేం లేదుగా-వాళ్ళతో కలిసివస్తె మంచిదిగదా?-అని చెబుదా మను కున్నాడు. ఎలా చెప్పుతాడు.

ఇల్లు చేరుకున్నారు. ఆ వెనుకనే తల్లిదండ్రులు, తమ్ముడు వచ్చాడు. పాలెర్లతో అన్నయ్య కొట్టి దగ్గకి వెళ్ళాడు.

'ఒరే రఘువతి! నీకు బుద్ధుందా? వదిన నీవు అలా కలసి రావడం చూచి లోకం ఏమనుకుంటుంది. నా పరువు కాస్త గంగలో కలిపేటట్లు వున్నావు. ప్రొద్దున చాలిదగ్గరికి వచ్చేటప్పుడుకూడా వదినతో పరా చికాలాడుతూ వస్తూంటే అందరు చూచి బిక్కమొహవేసేసరికి నా పరువు నకం చచ్చిపోయింది.'-

రాఘవయ్య నోటినుండి ఈ మాటలు కోపంగా జడివానలా అకస్మాత్తుగా వెలువడ్డాయి.

ఆ మాటలకు రఘువతి నెవరో బల్లెంతో పొడిచినట్లైంది.

'నాన్న! మీరేమంటున్నారో నా కర్థం కావడంలేదు'

'అవును. నీకెలా అర్థమవుతుంది. రఘువతి కమలకు .... అని లోకం కోడై కూస్తూంటే అప్పుడు అర్థమవు తుంది?' - రాఘయ్యలో యీాన డింవు.

'మామగారు!....ప్రాణంవిసిరినట్టు అంది కమల. ఆపైన ఇంకా ఏమో అనబోయింది. కాని నోరు పెగల్లేదు అప్పటికే ఆమె మొహం మాడిపో యింది. కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

'నాన్నా! మీరు అపోహపడుతు న్నారు. నాకాదృష్టి లేనేలేదు'-

'అపోహపడేది నేను కాదు. లోకం _ సంఘం. సంఘానికి మనం బయటపడకముందే జాగ్రత్తపడడం మంచిది.'

'లోకం.... సంఘం _ వీటికన్న ముందే మీరే అనుమానపడుతున్నారు లోకం ఏదో అంటుందని దానికన్నా ముందే మీరే అంటున్నారు.'

'ఈడొచ్చిన పిల్లలు ఇలావుంటే మంచిదికాదని బుద్ధిమాట చెప్పినందుకు నాన్న మీదికి ఎదురుతిరగాలా?' తల్లి కల్పించుకుంది.

'కొడుకులు చెడు మార్గాన వెళుతుంటే బుద్ధిమాటలు చెప్పటం తండ్రి ధర్మం, కాని ఏ విషయం ఎక్కడ ఎవరికి చెప్పాలో తెలియక అందరిముందట చెప్పితే పర్యవసానం _ ఇప్పుడు నాన్న అన్నాదే పరువు, అది బజారుపాలు కావటం తప్పదు'

'ఇక్కడెవరున్నారని_ తమ్ముడు, నేను వదిన పరాయివాళ్ళంకాదుగా!'

'ఎంత తేలిగ్గా వూహించావమ్మా పొడచూపిన అనుమానం ప్రపంచానికి ప్రాకక మానదు. రేపు ఈ విషయం అన్నయ్యకు తెలిస్తే వదిన జీవితం ఏమవుతుందన్న సంగతి ఆలోచించారా?'_

'పరువుపోయిన మనిషి జీవించే కన్నా చావడం మేలు. ఇంతవరకు మన కుటుంబగౌరవంగా బ్రతికింది. ఇకముందు కూడా అలాగే బ్రతకాలని వుంది. వదిన మరుదులు కలుసుకుని బజారుపాలైన కుటుంబాలు ఎన్నో వున్నాయి. మన కుటుంబం అలా కాకుండా వుండాలన్నది నా కోరిక' _ అని బయటికి వెళ్ళిపోయాడు ఏదో పనిమీద రాఘయ్య.

* * *

చాకల్ది వూరు తిరిగే రాత్రి_

అప్పటికే కమల మంచంలో చేరింది. ఆకలిగా లేదంది అత్తగారడిగిన ప్రశ్నకు ఏదో ఆలోచించుకుంటూ.

ఈమాత్రానికే అంతగా బాధపడితే ఎలా?_అని మందలిద్దామనుకుంది. ఏమనుకుందోగాని తరువాత వూరుకుంది,

మిగతా వాళ్ళందరికి భోజనాలు వడ్డించింది.

రఘుపతి ఇంటిపట్టుకే రాలేదు.

'ఎక్కడికి వెళ్ళాడో ?' దిగులు పడింది తల్లి.

ఆమె మనస్సంతా కొడుకుపైనే వుంది. ఓ దిక్కు ఆమె మనసులో జోరీగ మసులుతూనే వుంది.

జీవితం ఓ పెద్ద స్టీమరులాంటిది. స్టీమరులో ప్రయాణం చేసేవాళ్ళు సుడిగాల్పులు రావాలని ఎప్పుడూ

కోరుకోదు. ఒకవేళ అనుకోకుండా వచ్చిన సుడిగాలులకు ఎలా తల్లడిల్లిపోతారో, అలాగేవుంది ఆమె పరిస్థితికూడా.

అసలే రఘుపతి పట్టుదలమనిషి. ఏ అఘామిత్యానికి పాలుపడతాడో ఏమో? _ మాటిమాటికి రఘుపతి మాటలే జ్ఞప్తికి వస్తున్నాయి. ఏవిషయం ఎక్కడ ఎవరికి చెప్పాలో తెలియక అందరి ముందట చెప్పితే పర్యవసానం ఇప్పుడు నా న్న అన్నాడే పరువు అని, అది బజారు పాలుగాక తప్పదు'_

భగవాన్! ఈ ప్రళయం నుండి మమ్మల్ని రక్షించు' _ వేడుకుంది. ఆపద వచ్చినప్పుడు భగవంతుడ్ని వేడుకోవడం మానవ నైజం.

• • •

కమల పడుకున్నదే గాని నిద్ర పట్టటంలేదు. ఎక్కడికో ఆమె ఆలోచనలు తిరుగుతున్నాయి. ఒక్కటి తనను ఓదార్చటంలేదు. లోకం.... సంఘం.... చిత్రవధ చేస్తున్నాయి.

కవుల కళలలో నీళ్ళు తిరుగుతూ ఉన్నాయి. తన జీవితంలోకి రాయి విసిరేసారు. ఆరాయి శిలానికి తగిలింది. ఆడదానికి శీలం పవిత్రమైంది. ఆ పవిత్ర శీలంపైన మచ్చ ఏర్పడితే బ్రతకడం కష్టం-

ప్రశాంతంగా నిద్రోతున్న బావిలోనికి రాయి విసరితే అలలు లేచి బావంతా చలించిపోతుంది. అలాగే ఆమె హృదయంలో కూడా చలనం లేచింది.

తనేం చేయాలి.

ప్రతి భర్త తనభార్య తనకొరకే పరిమితమై ఉండాలని కోరుకోవటం సహజం. ఒకవేళ ఆ కోరిక వమ్ము అయితే భార్యను సహించే ఓర్పు ఏ భర్తలోను ఉండదు.

రేపు ఈ విషయం తన భర్తకు తెలిస్తే, తెలియదన్న సమస్య లేదు. అనుమానం ఓ పెద్దసుడిగాలిలాంటిది. ఓ చెట్టునుండి మరో చెట్టుకు_ ఇలా వ్యాపిస్తూనే ఉంటుంది.

తన సమాధానం ఏమిటి ? చెప్పినా నమ్మగలడా? అసలు నమ్మనిస్తుందా ఈ సమాజం ?_

—గజగజ వణికిపోతుంది కమల. అందరు తనను కులట.... కళంకిని.... అని హేళన చేస్తున్నట్టూ బాధపడసాగింది.

ఏం చేయాలి? ఏది చేస్తే ఈ సమస్య పరిష్కార మవుతుంది?_

'చావాలి'.

'చావంటే భయం. ఆ పని నా చేత కాదు'.

'అయితే బ్రతుకునిందలతో, అపవాదులతో జీవితాంతంఏడ్చుకుంటూ బ్రతుకు'.

చస్తే - ఈ అపవాదులు మాసి పోతాయా?'

'నీ పిచ్చి గానీ, చచ్చినతరువాత ఈ సమస్య లుండవు.'

ఆత్మ హెచ్చరింపులకు _లేచింది. దృఢంగా అడుగు ముందుకువేసింది. చెరువు వైపు అంగలు వేసింది.

• • •

రఘుపతి_తిరుగుతూనే ఉన్నాడు. ఎక్కడెక్కడతిరుగుతున్నాడోతనకే తెలియటంలేదు. ఎక్కడ తిరిగినా అవే ఆలోచనలు - తండ్రి మాటలు శూలాల్లా తాకుతున్నాయి_చిత్రవధ చేస్తున్నాయి.

'మగతనం' లేనివాడని భార్య నిందవేస్తే, తండ్రి మరో వైపు నుండి త్రిప్పి కొట్టాడు.

నొప్పి ఉన్న పుండుపైన కారం పడినట్టు తండ్రి నింద.

వదినతో....ఆలోచించ లేకపోతున్నాడు. బాధతో అతని శరీరం వణుకుతోంది.

ఒకవైపు మగతనం లేదని_మరో వైపు వదినతో రంకు_రెండు వైపుల కత్తి తనమీద సవారీ చేస్తోంది.

నవ్వాలో ఏడ్వాలో అర్థంకాని పరిస్థితి నవ్వాడు_ మరీ నవ్వాడు అయినా ఆ నవ్వులో జీవం లేదు.

రఘుపతిని వేదించేది, తనతండ్రి మందలించినందుకు కాదు. వదిన తమ్ముని ముందట తనపై నిందవేసినందుకు.

అనుమానం చాలా భయంకరమైనది. అనుమానం మనిషిలో కలుం గూడదు. కలిగితే మనిషి పతనానికి దారితీస్తుంది. రేపీ విషయం అన్నయ్యకు తెలిస్తే వదిన జీవితం నాశనం కాక తప్పదు_

పోతే, తమ్ముడు తనకు ఓ కంట కనిపెడుతూనే వుంటాడు. వాడి భార్యతో మాట్లాడినా, ఏదన్నా పని చెప్పినా తనకు అసహ్యించుకుంటాడు. పైగా, మనం అనుకున్నంత మంచోడుకాదు'_ అని వాడి భార్యకు చెప్పుకుంటాడుకూడా.

అనుమానం పిశాచం లాంటిది. మనిషిని వేదిస్తూనే వుంటుంది.

మూలం ఎవరైతేనేం? - పరోక్షకంగా తన వల్లనే ఇద్దరి జీవితాలు నాశనం కాక తప్పవు.

జీవితంలో చెడు ముద్ర పడకుండా చూసుకోవాలి. ఓ సారి ఆ ముద్ర పడిందంటే, అది ఆజన్మాంతం చెరగకుండా వుండడమే

గాక ఎదుటి వ్యక్తులచేత నవ్వుల పాలు చేయిస్తుంది.

రఘుపతి ఆలోచనలు వేడెక్కుతున్నాయి.

'లోకం.... సంఘం .... పరువు.... బజారు'_తండ్రి నిందలు.

'ఫ్యాషన్లు.... మగతనం_కోర్టులు_ భార్య బెదిరింపులు.

పిచ్చివాణ్ని చేస్తున్నాయి_ జుట్టంతా పీక్కున్నాడు.

జీవితమీద విరక్తి_

'తనెందుకు బ్రతకాలి? ఎవర్ని వుద్ధరించటానికి బ్రతకాలి?'_

తన భార్యకొరకా?_తన్ను పెంచిన తల్లిదండ్రుల కొరకా? లేక పుట్టినందుకు విధిగా బ్రతకాలా?_

అసలు తనను బ్రతకనిస్తారు?_

'పరువు పోయిన మనిషి జీవించడం కన్నా చావడంమేలు'_తండ్రి మాటలు రంపపుకోత కోస్తున్నాయి.

అవును తను చస్తే తన భార్య సుఖపడుతుందేమో వదిన జీవితం బాగుపడుతుంది. తమ్ముని సంసారంలో అనుమానమనే పిశాచాలు వేదించవు. ముఖ్యంగా తల్లిదండ్రుల పరువు కత్తిలేని బంగారంలా వుంది.

అప్పటికే రఘుపతి చెరువును చేరుకున్నాడు.

